# పట్టెడన్నం!



కీ॥ శే॥ పూడిపెద్ది వెంకటరమణయ్య

ఏమో! ఆ యిద్దరు పిల్లలకూ ఎన్నేళ్లు వచ్చేయో! ఎన్నియుగాలు కడచేయని అతడనుకుంటున్నాడో అసలలాంటి ఊసే అతడనుకుంటున్నాడో లేదో!

అతని కరవై దాటినట్టుంది. బాహ్యదృష్టి చెదరడంచేత ఆ కన్నులు అతని హృదయాన్నే ఆవరించుకొని ఆహరించుకుంటున్నాయి. అంటుకుపోయిన పొట్ట ప్రక్కటెముకలు, చినిగిన చిన్న గామంచా, పైమీద చిన్న తడుపుగామంచా శ్రీధరరావూ చిదపచిదప కన్నులూ, శిథిలమయిపోయిన తలకట్టూ, ముడుతలుపడ్డ ఫాలం, వెలుగు తగ్గిన వాని కన్నులకు లోకం లీల, అంతరంగం స్థూలం. అది యిప్పు డాకలిదేవతగా మారింది. వంగిన వెన్నంటుకుంది యీ పాడు కడుపు.

రెండుజాములు తిరిగింది వేళ. ఒకచేత మాధురిని, ఒకచేత మధుసూదనుని పట్టుకొని, అడుగులు రాచుకొంటూ మెల్లగా నడుస్తూ ఆ మెట్లెక్కుతున్నాడు శ్రీధరరావు. మాధురి చిన్నపాట పాడుతూంది. మధుసూదను డేడుస్తున్నాడు. అడుగడుగునా విసుక్కొని వ్రేలపడిపోతున్నాడు శ్రీధరుడు. తలుపు తట్టేడు.

చంద్రమ్మ తలుపు తీసింది. శ్రీధరుని అన్న కూతురామె. నలభై సంవత్సరాలామె వయస్సు. ముప్పయి సంవత్సరాలాయ ఆమె వితంతువు. ఆచార సాంప్రదాయాలే జీవంగా కాలక్షేపం చేస్తూన్న తులసిమొక్క. ప్రవిమల స్వచ్ఛ భాగీరథీ జలం. ఒక్కరితా ఆ కుటీరంలో, ఏకాదశులతో ఏకాంతాలాడుకుంటూ, స్నానాలతో సహవాసం చేసుకుంటూ కోర్టిప్పించిన భరణపురాళ్ళతో కోటికి పడగెత్తినట్టు కాలక్షేపం చేస్తూంది.

"బాబూ! ఏం చేసేవు?"

శ్రీధ: అమ్మా, వాడిని చూచేను. వాడిని గూర్చి ఇరుగుపొరుగువాళ్ళనూ అడిగేను. మరి...

చంద్ర: ఏమిటి బాబూ నీ నసుగు? కొంప ముంచేస్తావు కాబోలు!

శ్రీధ: ఏంచేసేది చంద్రం? పద, లోపలకు పద. నా కాకలి విపరీతమయిపోతూంది, ఇంత ముద్ద తిని మరీ మాట్లాడుకుందాం.

చంద్ర: ఆకలేమిటి బాబూ! పీకలమీదికి వస్తూవుంటే మీ మొగాళ్ళకేం తెలీదు గాని—(మాధురి నెగాదిగ ముమ్మారు చూచి నిట్టూర్పు విడిచింది) ఇక గడువులేదు బాబూ మాఘమాసం దాకా ఉంచడానికి వీలులేదు.

మాధురి చొక్కా సవరించుకొని చేతులు కట్టుకొని నిలచింది.

శ్రీధ: అయితే చంద్రం, ఆలోచించుకుందాం. పద, లోపలకు పద.

చంద్రమ్మ తలుపు తీసి మధుసూదనుని వేపు చూచి "వీడి మాటేం చేసేవు?"

శ్రీధ: వాడిమాట సిరమెంది కాదూ? మంచిరోజు చూచి పసుబూ కుంకం పుచ్చేసుకోడమే కదూ. శ్రీరామా! ఆపద్బాంధవా! చంద్రం! కన్నులు తిరుగుతున్నాయి. ఒళ్లు తూలుచుకొని వస్తాను. చెవులలోనుంచి వేడిగాడ్పు వస్తూంది. ఇంతన్నం పెట్టు.

మధుసూదను డేడుస్తున్నాడు.

చంద్రం: ఎందుకురా ఏడుస్తున్నావు?


మధు: ఆకలేస్తూంది.

చంద్ర: అన్నం ఉడకనీ!

మధు: చద్దిఅన్నం పెట్టు.

చంద్ర: అయ్యో నా బ్రతుగా! విధవ ముండకు చద్దికుండెలా వస్తుందిరా? ఆ నూతిదగ్గర

# మీ జుట్టు ఈ విధంగా అదుపులేకుండా ఉంటే




# స్వస్తిక్ పరిమళ ఆముదం వల్ల దాన్ని అదుపు చెయ్యండి



మీ జుట్టు ఉంగరాలు తిరిగి ఒత్తుడు పడక ఎదురు తిరిగేదయితే, ఏదో ఒక తల నూనె ఏదైనా సరే అనుకుంటే కాదు. ఇల్లాంటి జుట్టులో ఉండే శోభ నంతనూ స్వస్తిక్ వారి పరిమళ ఆముదం వెలికి తెస్తుంది. ఈ జుట్టును మీరు సరిగా ముస్తాబు చెయ్య గలిగేట్టు చేస్తుంది. మనోహర సుగంధ పరిమళ మిళిత మైన స్వస్తిక్ పరిమళ ఆముదం అభిరుచు లెరిగిన స్త్రీ పురుషులకు ప్రియమైనదిగ గణుతి కెక్కింది.

స్వస్తిక్ వారి నాణ్యమైన ఇతర వస్తువులలో కొన్ని: కాంతి సబ్బు.
స్వస్తిక్ షేవిన్గ్ స్టిక్. బట్టల సబ్బులు.
గోవాలిన్ బ్రాండు వనస్పతి మొదలైనవి.



## స్వస్తిక్ పరిమళ ఆముదం

భారతీయులై ఉండండి.

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెట్

బొంబాయి

SHILPI Som. 21 Telugu

సేల్సు డిపో, మద్రాసు : 14, జి. స్ట్రింగర్ వీధి (లోన్ స్క్వేర్) మద్రాసు.
సేల్సు డిపో, బెంగుళూరు : ఆర్కాట్ శ్రీనివాసాచారివీధి, బెంగుళూరు సిటీ.
సేల్సు డిపో, కొచ్చిన్: బజార్ రోడ్, మట్టాన్ చేరి, కొచ్చిన్.

స్నానంచేసి సంధ్య వార్చుకో. బాగున్నావు కాలింగివాడిలాగు నువ్వూ దండమూను! అవునే మాధురీ ఎక్కడకు పోయేవే వీధులంట గాడిద లాగు కాళ్లరగేసుకొని. ఆడుదానివి కావూ! స్నానంచేసి నా వెనకపని సాయంచేయరాదూ? మీ నాన్న ఆకలంటున్నాడుగదా! లే, గామంచా కట్టుకొని స్నానంచేసిరా, పచ్చడి రుబ్బుదువు గాని.

వడకిపోతూన్న శరీరాన్ని తడి ఒత్తుకుంటున్నాడు శ్రీధరుడు. కంట తడి ఒత్తుకున్నా ఆరలేదు. గడగడలాడిపోతూన్న ప్రాణాలా అస్థిపంజరంలో పరిస్ఫుటంగా కనబడుతున్నాయి. "ఆకలి! ఆకలి!"

చిన్న గామంచా కొంగుపీకను చుట్టుకొన్న బట్టకట్టుతో నూతివైపు వెళుతూన్న మాధురిని చూచింది చంద్రమ్మ. ముక్కుమీద వ్రేలువేసుకొని "ఎంతమాట! బాబూ! నీ స్వామ్మికో దండం నీకో దండం. నీ బస వేరే చూచుకో. నేనీ కొమ్మలో దూరలేను సుమా! ఆ యిల్లాలు మా పిన్ని చచ్చి స్వర్గాన్నుంది. అదృష్టవంతురాలు, ఈ అగ్గి నీ మెడకు కట్టేసింది, ఈ కుంపటిని గుండెకు రాసేసింది. ఇక లాభంలేదు బాబూ! ఏ తలమాసినవాణ్ణో చూచి మాధురి నిచ్చేయాలి.

శ్రీధ: ఏమి దారి చంద్రం? ఎవడూ కనబడడు.

చంద్ర: కనబడకపోవడమేమి? వాళ్ల రామదాసున్నాడు కాదూ.

శ్రీధ: చదువురానివాడు, తుంటరులతో తిరుగుతూ ఉంటాడు.

చం: ఆఁ! మరెవళ్ళుమాత్రం భారతం పారచదివేస్తున్నారు? పెళ్ళయితే వాడే తిన్నగా ఉంటాడు.

శ్రీధ: అయితే వాడికిచ్చేమంటావేమిటి మాధురిని. రామా! రఘుకులసోమా! తల్లీ చంద్రం ఆకలేస్తూంది ఇంతన్నం పెడుదూ? జీవుడు కొట్లాడిపోతూంది.

చంద్రం: అన్నానికేం పెడతాను గాని ఇక రేపటినుండీ నువ్వు మాధురిని నా యింటికి తీసుకురాకు.

శ్రీధరం త్రుళ్ళిపడి ఏమమ్మా అలాగన్నావు? తల్లిలేని పిల్ల అమాయకురాలు అల్లరచేయదు. ఎందుకలా అన్నావు.

రసాయనశాస్త్రంలో :



1947 నోబెల్ బహుమానమందిన
బ్రిటీష్ శాస్త్రవేత్త
సర్ రాబర్టు రాబిన్‌సన్

చంద్రం: ఎందుకా? కూతుర్ని కొంప కగ్గిట్టుకోమన్నావా? నాకొద్దు తండ్రీ! ఈ బాధ—

శ్రీధ: ఏం బాధ?

చం: (కళ్ళు రెప్పలు కనబడకుండా విప్పి) నా యింట అది పెద్దదయిపోతే?

శ్రీధ: అయ్యో! దానికి నిన్ననిండీ ఇంకా పదేండ్లు వెళ్లనిదే? ఇంతలోనే పెద్దదయిపోతుందా? "ఆకలి! ఆకలి" (కన్నులు గట్టిగ మూసుకున్నాడు.

చం: మీ మొగాళ్ళకేం తెలియదు. నా నెత్తిని వెలి రుద్దకండి. ఏమో పాపం దక్షతలేనివాడు తండ్రి తోడబుట్టినవాడని కనికరిస్తే నన్ను కులం చెడుపుతారేమిటి? నువ్వూ నీ పిల్లలూనూ. నే నెంతమాత్రం మాధురి నింట్లోకి

రానివ్వను. తరువాత నీ యిష్టం. అంత్యనిష్ఠురం కంటె ఆదినిష్ఠురమే మేలు. తెలిసిందా?

శ్రీధ: పెండ్లి చేసేస్తానని చెప్పేను కానూ మాఘమాసందాకానయినా గడువివ్వవూ? హారే! రామచంద్రా! కరుణాసాంద్రా!

చంద్ర: గడువేమిటి కళ్ళు పొడిచేసుకోవాలి గాని మరేం దారి కనబడదు. (తడి గామంచా కట్టుకొని తండ్రిప్రక్క నిలబడ్డాది మాధురి. చంద్రమ్మ ఆమెను తీక్షణంగా చూచింది) ఎంత మాటా? ఏమిటి బాబూ యీ ఘోరం ఎంత పవిత్రమయిన వంశం? ఎంతటి సాంప్రదాయంగల కుటుంబం ఏం బాబూ! ఇలాగు కులశీలాలు నీటు కలిపేస్తున్నావు? మరి ఊరుకోకూడదు. మార్గశిరమే కాదూ ఇది. ముహూర్తాలున్నాయట. వాళ్ళ వెంకికి పెళ్ళిచేస్తున్నారు. పున్నం వెళ్ళిన తదియనాడు నువ్వుకూడా దీనికి ముడిపెట్టించీ.

శ్రీధ: శ్రీరామా! నా కభ్యంతరం లేదు. పెండ్లికొడుకు లేడు.

చం: రామదాసు కిచ్చి.

శ్రీధ: వాడు పనికిమాలినవాడు. నోరులేని పిల్లను ఆ తుంటరివాత పడేస్తుంటావా?

చం: అయితే ఏ సబుజడ్జీనో తీసుకురా నీ కూతురుకోసం. ఎక్కడా సంబంధాలు లేందే ఏం చేస్తాం?

శ్రీధ: కడతేరా చూచేక లేవనుకోవాలి. కొంత అవకాశం వద్దూ?

చం: ఆఁ! ఈ పన్నెండేళ్ళాయా లేని అవకాశం నీకు మాఘంలో వస్తుందా? దాని రాతెలాగుంటే అలాగవుతుంది. ఇచ్చి.

శ్రీధరుడు పీటమీద కూర్చున్నవాడు గోడకు చేరబడిపోయాడు. కన్నులు మూసికొన్నాడు. వాని కన్నులలో ఘోరస్వరూపి చంద్రమ్మ నిలబడ్డాది. నల్లని మనిషి. తెల్లని ముసుగు. చేతిలో ఇనుపకట్లూ, మరమేకులూ, పెనిచిన చేన్రతాళ్లూ సంకెల జతలూ కోరలు క్రిందిపెదవితో కవుడు గరచికొని—కఠినములయిన కంచుగ్రుడ్లతో తన వైపు చూస్తూంది.



ఆ దృశ్యం విదలించుకొన్నాడు. మంటలెగసే జొట్టుతో కుష్కించి వేడియావురులు గ్రక్కే శరీరంతో సూదులలాటి రోమాంచాలతో-చీకటి కనుబొపలతో, దీర్ఘములయి దేవురించుకొనే బాహువులతో ఆకలి దయ్యం ఆక్రమించిందానని కన్నులను—మీద పడుతుంది. రెండు చేతులా కుక్షి నదుముకొని-వార్ధక్యాన్ని తిడుతూ-ప్రక్క నిలచిన మాధురిని మెల్లగ జేచాచి తడవేడు. "మాధురీ! అని పెద్ద కేక పెట్టి మూర్ఛిల్లినట్టూరుకున్నాడు.

కన్నీటితో వాని పండువెండ్రుకల గుండె తడిసిపోయింది. గుండె యెముకలలో జాలిచిగుళ్లు కదలేయి.

చంద్రమ్మ వంశపవిత్రతా చంద్రకాంతులు ముఖాన్న ప్రసరింప, నిర్మలాన్ని గరగుల్తూన్న ఆచారపు కన్నులతో రాక్షసత్వం వహించి నిలచింది.

మాధురి ముఖాన చిరునవ్వు మొలకెత్తి ఎదురుగ కుంటా నిలచింది.

అక్కడ గోడవార సగము వీడిన లాగయిన సవరించుకోకుండ కన్నీటి బరిటల కసరు చెక్కులతో నిద్రపోతున్నాడు మధుసూదనుడు. సూర్యుడు పడమర చూచేడు.

మంచంనమున బొంతమీద కూర్చున్నాడు శ్రీధరుడు. అతని కిరుప్రక్కలా మాధురీ మధుసూదనులు నిద్రపోతున్నారు హాయిగా ఊర్పులు తీస్తూ. ఆముదపు దీపము వెలుగులో అంతా తానై కనబడుతూంది చంద్రమ్మ.

"ఏం చంద్రం! అయితే నిశ్చయమే!"

"ఆఁ-వాళ్ళు వచ్చి అప్పుడే ఆ మఠంలో విడిద్రిచేసేరు. అరగంట బాబూ ఏముంది, ఇట్టే వంటలు చేసేస్తాను. వాళ్ల సీతక్కను పిలిచేను. గాడీలో నిప్పువేసేను. మాధురిని రేపు సుముహూర్తానికి తెమలాలా."

"వాడికే చంద్రం—వాడు కఠినాత్ముడట. కన్నులలో పెట్టికొని పెంచుకున్నాను మాధురిని"

"ఆఁ! నీవే కన్నావు. మరెవ్వరినీ అమ్మగనలేదు కాబోలు! నువ్వొక్కడవే చేసేస్తున్నావు కాబోలు. కులశీలాలు దక్కాయని సంతోషించక కూనరాగాలు తీస్తావేమిటి బాబు.

(నిద్దురపోతూన్న మాధురిని వడకుతూన్న చేత్తో తడవి)

వద్దు చంద్రం! ఆ పసికూన కుత్తుక కురిపెట్టలేను. మంచివాడిని చూచి ఇస్తాను. నా మాట విను. నన్ను త్రోసికు.

నేనేం త్రోసేస్తాను. కులం త్రోసేసుంది. మానీ నాకేం. వాళ్ళె సుబ్బి చెడిపోయి వెధవపెళ్ళి చేసుకుంది. ఎదిగిన పిల్లను నువ్వింట్లో పెట్టుకొ కూర్చో, చెడిపోయీ వాళ్లను బాగుచేసే వాళ్లెవరూ? అగ్రహారంలో నీ యింటికి వెళ్ళు. అందులో నువ్వూ నీ పిల్లలూ ఎలాపోతే నాకేం? నేనిక నీ సంరక్షణ చెయ్యలేను. నీ దమ్మిడీ కానీ నాకు వద్దూ వద్దు.

చంద్రం ఏమంత కఠినంగా మాట్లాడుతున్నావు. ఏ ఆధారంలేని నామీద నీకు జాలిలేదూ? నీ తండ్రికి తోడబుట్టినవాడను కదా?

"అందుకే ఆదరించేను. కాని నీ పచ్చి తురక పనులు నేను నెత్తిని రుద్దుకోలేను సుమా! పండులాంటి కులం పాడుచేసుకొని.

శ్రీధ: (త్రుళ్ళిపడి) అన్నట్టు చంద్రం శారదా బిల్లు...పిల్లకు పద్నొండో యేడు ప్రవేశించింది ఎలాగు?

చంద్ర: ఏ శ్రాద్ధం బిల్లూ తెలియదు నాకూ? నీ పిల్లకు పెళ్ళిచెసుకుంద్రికి నా దిష్టమేమిటి? ఏదో సాడ్డు పెట్టి పెళ్ళి మానేద్దామని చూస్తున్నావు. నేను వెఱ్ఱిముండను కాను, నాకూ తెలుసు నీ యెత్తులన్నీ. నీ కర్మం నీదీ నాకేలా. ఇదిగో నీ మూట నీ బొంత చుట్టబెట్టుకొని పిల్లల్ని చేత్తో పట్టుకొని అవతలకు వెళ్లు. నాకీ బంధుత్వాలూ అక్కర లేదు. నాకేలా వేశ్యనా మడిపించుకో కుండా కాలక్షేపం చేస్తూన్న నాకీ తలవంపులేలా. నీ కర్మం నీది. దూరంగానే వుండు. ఆ పెళ్ళి వాళ్ళను పొమ్మని చెప్పేస్తాను. ఎల్లుండికి తెస్తాను వాళ్ళకో పెళ్లికూతుర్ని నన్ను ఇక చూడ్డానికయినా ఎప్పుడూ రాకు. నీ దస్తావేజు నువ్వు పట్టుకుపో.

ఆకలిగొట్టు బ్రతుగాలా బ్రతిగేది చంద్రం? నా కేకరున్నారు.

---

* ఆనందవాణి

# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు-1

★

[ప్రచురణ : ప్రతి ఆదివారం]

సాలుచందా .... రు. 14/-
అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలపవలెను. లేకుంటేజవాబు ఆలస్యమవుతుంది. మనియార్డరు "మేనేజరు, ఆనందవాణీ ఆఫీసు, 12 తంబుశెట్టివీధి, జి.టి. మద్రాసు" అని వ్రాయవలెను. వ్యక్తుల పేర పంపవద్దు.

—మేనేజరు.


ఏమో ఏ ధైర్యంమీద ఇంత కానిపనికి తలపెట్టేవో నాకేం తెలుస్తుంది?

నాకే ఊహాలూ లేవు చంద్ర. నమ్ము నామాట. మంచివాడుంటే ఇప్పుడే ఇచ్చేస్తాను. తుంటరికెలా యివ్వనూ!

నీ త్యాగాన్ని వర్ణించుకోవానికి చాలా కాలముంది. నీ గౌరవిబుద్ధులు నా కొంపను బెట్టకు. లేచి వెళ్లు. సీతక్కా వెళిపో! పెళ్ళి లేదు పెటాకులూ లేదూ. అతగాడికీ సంబంధం చాలదట. ఈ రంభకోసం ఏ నలకూబరుడో పుడతాడట. వెళ్లమకు. నాకేలా? వెళ్లు బాబూ నీ కాళ్లకి దండం పెడతా. నా గడప విడిచి వెళ్లు.

పిల్లలిద్దరినీ నిద్దరలేపి చెరో చేతా పట్టుకొని మంచం దిగి నిలిచేడు శ్రీధరుడు. వాని కన్నుల కాకలిదయ్యం కనబడింది. అర్ధరాత్రిని సగంమేర దాటిన సూర్య కాకాశాన్న కనబడ్డాడు. నిలువుపాటున మంచంమీద కూలబడ్డాడు బిడ్డలనీ వదలి రెండుచేతులా తల నదుముకొన్నాడు. అయోధ్యరామచంద్రా, శ్రీహరీ! వాసుదేవా? ఎందుకు మిగిల్చేవు నా ఆయుస్సు ఇంకా ఎంత ఉంది. ఏమి ప్రాణం! ఆకలిచిచ్చు రగిల్చే మాధుర్యం ఎంతేనా ఉంది దీల్లో. దీనిని విడిచిపుచ్చడం ఎలాగు? అబ్బ! ఆకలి పిశాచాన్ని వదలించుకోడ మెలాగు. పిల్లలు, ప్రాణం. నా ప్రాణంకంటె ఎక్కువా! ఏమీ తోచదు.

చంద్రం...

చం: ఎందుకయ్యా!

శ్రీధరుడు వెక్కి వెక్కి యేడ్చును.

చం: అర్ధరాత్రివేళ ఈ బుడిబుడి దుఃఖాలేమిటి. నిన్నేదో అన్యాయం చేసేననుకుంటుంది లోకం. నీ పుణ్యమాయెను నాకే అపకీర్తి కట్టకు.

శ్రీధ: ఆకలినుండి ఇంతవుతున్నాను.

చంద్రం: కులాన్ని మింగేసి కడుపునింపుకో.

శ్రీధ: ఊఁ. నీ యిష్టమే కానీ చంద్రం! కులం! శీలం...రామప్రభూ! ఆ మంచంమీద కొరిగేడు.

వాని కన్నులలో ఒక వింత దృశ్యం కలగా కలతగా, రంగులు పూనుకొంటున్నాడు.

ఎగిసిపడే అగ్నిజ్వాలలు. వానిలో నుసి అవుతూన్న పసి మాధురీ ప్రక్కను నవ్వుమొగంతో ఇంద్రమ్మ.